తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
05 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

## పోచారం డ్యామ్ వాగులో పడి వ్యక్తి మృతి

**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 4 జనంసాక్షి**

పోచారం డ్యాం వాగులో పడి వ్యక్తి మృతి.స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రాజంపేట మండలం సిద్ధాపూర్ గ్రామానికి చెందిన పచింటి శేఖర్ వయసు (32) సంవత్సరాలు.చేపల వేట కోసం మండలంలోని పోచారం డ్యాం పరిసర ప్రాంతంలోని వాగులోని వెళ్లాడని చేపలు పడుతున్న క్రమంలో అక్టోబర్ రెండవ తేదీన ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందాడు.శుక్రవారం రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ మృతుని ఆచూకీలభ్యం కాలేదని ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.దానితో పోచారం ప్రాజెక్టు నీటి ప్రవాహంలో ఎస్డిఆర్ఎఫ్,ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు శనివారం మృతదేహం లభ్యమయిందని ఎస్.ఐ.భార్గవ్ గౌడ్ తెలిపారు.మృతుని భార్య జ్యోతి చేపల వేట కోసం శేఖర్ వెళ్లగా ప్రమాదవశాత్తున నీటిలో పడి మృతి చెందాడని దరఖాస్తులు పేర్కొనగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై భార్గవ్ గోల్డ్ తెలిపారు.

## వైభవంగా చత్రపతి యువసేన దుర్గాదేవి శోభయాత్ర



**మంథని, (జనంసాక్షి) :**

శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలందుకున్న దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కమాన్ పూర్ స్థానిక బస్టాండ్ సమీపంలో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో ప్రత్యేక అలంకరణతో అమ్మవారు పూజలు అందుకున్నారు. శనివారం నిర్వహించిన అమ్మవారి శోభాయాత్ర మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగి మార్మోగింది. అనంతరం ఉత్సవమూర్తి అయినా అమ్మవారిని గంగమ్మ ఒడికి తరలించారు. ఈ కార్యక్రమంలో భవాని దీక్ష పరులతో పాటు పలు పార్టీల నాయకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 4 జనంసాక్షి**

మండలంలోని లింగంపల్లి కలాన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీరుడి రాజు మరియు మాసానిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చెట్టుకింది శ్రీనివాస్లు శుక్రవారం ఎల్లారెడ్డి మదన్ మోహన్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ సీనియర్ నాయకులు బాలరెడ్డి,గంగారెడ్డి,విక్రాంత్ రెడ్డి,బండ బాబు,భాస్కర్ రెడ్డి, మధు,బన్నీ,బాబురావు,రవి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ పై సంతకాల సేకరణ

**నగరంలో ఆదివారం 60 వ డివిజన్ ఇందిరా చౌక్ వద్ద ప్రారంభం**

**నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 04 (జనంసాక్షి):**

ఈ నెల 17 వరకు ఓట్ చోరీ రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ జరుగుతుందని నగరంలోని అన్ని డివిజన్లలో డివిజన్ కు కనీసం వందకు తగ్గకుండా సంతకాలు చేపడుతామని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ లో చాలా ప్రాంతాలలో ఓట్ చోరీ జరుగుతుందని మొన్న పాదయాత్రలో పీసీసీ అధ్యక్షుడికి ఆధారాలతో చూపించామని అన్ని డివిజన్లలో దొంగ ఓట్లను వెలికి తీస్తామని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం ఇందిరా చౌక్ వద్ద 60 వ డివిజన్ నుండి ప్రారంభిస్తున్నామని కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 17 వరకు ఈ ప్రక్రియ పూర్తి చేసి పిసిసి కి పంపిస్తామని ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు పాల్గొంటారని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి..!



**మంథని, (జనంసాక్షి) :**

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుతూ.. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత సన్నిధిలో నిర్వాహకులు శనివారం వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## లండన్ లో దమ్మన్నపేట యువకుడు ఆకస్మిక మృతి

**మహేందర్ రెడ్డి మృతి పట్ల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి..**

**మేడిపల్లి,అక్టోబర్ 4(జనంసాక్షి):**

వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి పెద్ద కుమారుడు మహేందర్ రెడ్డి లండన్ లో గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..వారి కుటుంబసభ్యులను పరామర్శించారు..ఎంతో భవిష్యత్తు ఉన్న మహేందర్ రెడ్డి చిన్న వయసులో మృతి చెందడం బాధాకరమని, ఆ భగవంతుడు మహేందర్ రెడ్డి అమ్మానాన్నలకు మనోధైర్యాన్ని కల్పించాలని వేడుకున్నారు.మహేందర్ రెడ్డి మృతదేహాన్ని ఇండియాకు త్వరగా తీసుకరావాల్సిందిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విన్నవించగా తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేందర్ రెడ్డి మృతదేహాన్ని ఇండియాకు త్వరగా



తీసుకవచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించగా, సిఎస్ లండన్ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తాగునీటి కోసం రోడ్ ఎక్కిన మహిళలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (జనంసాక్షి)**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని రెండో వార్డ్ రామేశ్వర్పల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులకు గత నెల రోజులుగా త్రాగు నీరు రావడం లేదని డబల్ బెడ్ రూమ్ వాసులు సిరిసిల్ల బైపాస్ వద్ద ధర్నా నిర్వహించారు.మున్సిపల్ డిఈ , ఎఈ రావాలని డబల్ బెడ్రూం కాలనీవాసులు పెద్ద ఎత్తున మహిళలు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న దేవునిపల్లి ఎస్సై రంజిత్ పోలీసులు అక్కడికి చేరుకొని డిఈ, ఏఈలను రప్పిస్తానని చెప్పి హామీ ఇవ్వడంతో ధర్నా విరమింపజేశారు. డిఈ హనుమంతరావుకు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఈ హనుమంతరావు మాట్లాడుతూ వారం రోజులలో నీటి సమస్యను పరిష్కరిస్తానని , బోరులో మోటర్ పెట్టించి నీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కోలిండియా మాదిరిగా సీనియర్ ఓవర్మెన్స్ కి ప్రమోషన్స్ కల్పించాలి

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 04 (జనంసాక్షి):**

2014-15, 2016 ఎస్ఎంసీ బ్యాచ్కు చెందిన సీనియర్ ఓవర్మెన్స్కి కోలిండియా మాదిరిగా వన్టైం మెజర్ క్రింద ప్రమోషన్స్ కల్పించాలని సీనియర్ ఓవర్మెన్స్ యాజమాన్యాన్ని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 13 జూలై 2025నాడు జరిగిన అండర్ మేనేజర్ (ఈ-2) ఇంటర్నల్ పరీక్షల్లో సీనియర్ ఓవర్మెన్లకు 72శాతం మార్కులు వచ్చిన కూడా సెలెక్టు కాలేకపోతున్నామని తెలిపారు. ప్రతి ఇంటర్నల్ అండర్ మేనేజర్ నోటిఫికేషన్కు జూనియర్ ఓవర్మెన్లను వన్టైం మేజర్ కింద అనుమతించడం వల్ల వారే పరీక్షల్లో నెగ్గుతున్నారని అన్నారు. ఈ విషయంలో సీనియర్లకు చాలా అన్యాయం చేస్తున్నారన్నారు. తాము ప్రతిసారి ప్రమోషన్ కొరకు పరీక్షలు రాయడం 65శాతం నుండి 72శాతం మార్కులు సాధించిన మాకు నిరాశే ఎదురవుతుందన్నారు. 2014-15,16లో సెకండ్ క్లాస్ మేనేజర్ పరీక్ష పాసైన 50మంది సీనియర్ ఓవర్మెన్లకు వెంటనే ప్రమోషన్స్ కల్పించాలని కోరుతున్నాము.

## ఎస్‌ఓటూ జీఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి ఆర్‌జీ-1 ఎస్‌ఓటూ జీఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్‌కు పర్సనల్ డిపార్ట్ మెంట్ అధికారులు,వివిధ డిపార్ట్మెంట్ అధికారులు,ఉద్యోగులు వారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గతంలో జీడీకే-5 ఓసీపీ ప్రాజెక్టు అధికారిగా పనిచేసిన చంద్రశేఖర్ బదిలీపై కార్పొరేట్‌కు వెళ్లారు.గతంలో ఆర్‌జీ-1యస్‌ఓటు జియంగా పని చేసిన గోపాల్‌సింగ్ ఉన్నత పదవి జియంగా బదిలీ అయి..ఈ మధ్యనే ఉద్యోగ విరమణ పొందడంతో ఈ పోస్ట్ ఖాళిగానే ఉన్నది.ఆయన స్థానంలో చంద్రశేఖర్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ యం.రవీందర్‌రెడ్డి, డివైపియం వేణు, శ్రావణ్‌కుమార్, ఫిరోజ్‌ఖాన్,ఆఫీస్ సూపరింటెండెంట్ దేవాచారీ, అన్వేష్, దివ్యరెడ్డి, సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



**గోదావరిఖని, జనంసాక్షి :**అంతర్గాం మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు గీట్ల శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుర్ర నూకరాజు శనివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన శంకర్‌రెడ్డి, నూకరాజుకు శుభాకాంక్షలు తెలిపి క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమేకాక, రానున్న పరిషత్, గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడ్డి వెంకటేష్‌గౌడ్, కాంపెల్లి సంతోష్, కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, నాయకులు దీటి బాలరాజు, మారెల్లి రాజిరెడ్డి, తదితర నాయకులున్నారు..

## ఎమ్మెల్యే మక్కాన్‌కు కాంట్రాక్టు కార్మికులు ధన్యవాదాలు



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగ ండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్‌ను రామగు ండం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలి సి హృదయపూర్వక ధన్యవాదాలు తెలి పారు. కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అసెం బ్లీలో సుమారు 22సార్లు గొంతు వినిపించి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును కలిసి కాంట్రాక్ట్ కార్మికులకు అదనంగా రూ.5.500 బోనస్ మంజూరు చేయాలని కోరారు.ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి, మొత్తం రూ.5,500 బోనస్ ఇవ్వడానికి ఆమోదం తెలిపిందన్నారు.ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ 'కాంట్రాక్ట్ కార్మికులు ప్రభుత్వానికి పునాది లాంటివారని,వారి కష్టానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు కల్పించే దిశగా కృషి చేస్తామని మక్కాన్ తెలిపారు.

## పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్‌ఠాకూర్ ఓసీపీ-3లో ఉద్యోగం పూర్తిచేసిన పూదరి మల్లాగౌడ్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూదరి మల్లాగౌడ్‌కు సన్మానం చేసి ఆయన సేవలను గుర్తిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# 'జాతీయ కర్మయోగి అవార్డు గ్రహిత యాదవరాజు'ను..

## సన్మానించిన కేంద్ర మంత్రి సంజయ్‌కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి :**జాతీయ కర్మాయోగి అవార్డు గ్రహిత 68వ సారి షహిద్ సర్దార్ భగత్ సింగ్ జన్మదిన వారోత్సవాలను పురస్కరించుకొని నిఫా, ఎన్‌వైపి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని రాష్ట్ర నిఫా సంస్థ సెక్రటరీ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా..ముఖ్యఅతిథులుగా కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ హాజరయ్యారు.యువతకు ప్రేరణ సందేశమి చ్చారు.ఈ సందర్భంగా ఆ నాటి దేశ పరిస్థితులను గమనించి, దేశాన్ని, దేశ ప్రజలను బ్రిటిష్ వారి నుండి రక్షించుకోవాలని సూచిం చారు .భరతమాత దాస్య శృంకలాలను తెంచి స్వతంత్ర భారత దేశ నిర్మాణానికి ప్రాణాలను సైతం లెక్క చేయక ఊరికంభమెక్కి అసువులు బాసిన అమరవీరుడు షహీద్ భగత్‌సింగ్ ఈ నాటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు.'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదంతో యువతలో ఉత్తేజాన్ని నింపిన ధీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు.నామస్మరణలో ప్రతిధ్వని కనిపిస్తుందని, కానీ నేటి యువత కళ్ల ముందే ఎన్నో సంఘటనలు జరుగుతున్నా పట్టించుకోవట్లేదని పేర్కొన్నారు.స్వార్థం, చెడు అలవాట్లు, చెడు కల్చర్‌కు అలవాటుపడి ముఖ్యంగా మత్తు, మాదక ద్రవ్యాలకు అలవాటుపడి యువత ఆలోచనా శక్తి,ఆత్మస్థైర్యాన్ని కోల్పోతుందన్నారు.యువతను ప్రోత్సహించడానికి,వారి సేవలను గుర్తించి తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన యువతను 'యంగ్ ఛాంపియన్-2025'అవార్డుతో సన్మానించారు. గత 35సంవత్సరాల నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జిల్లాల్లో నిస్వార్థంగా సేవలందిస్తున్న రాష్ట్ర ఎన్‌వైపి, నిఫా సంస్థల అధ్యక్షులు కన్నెవేణి యాదవరాజును 150కి పైగా రాష్ట్రావ్యాప్త రక్తదాన శిబిరాలను నిర్వహించినందుకు గాను, స్వయంగా 68సార్లు రక్తదానం చేసినందుకుగాను ఇటీవల హర్యానాలో 'జాతీయ కర్మయోగి అవార్డు-2025'ను పొందారు.యువతను సన్మార్గంలో నడిపిస్తునందుకుగాను యాదవరాజును కేంద్ర మంత్రివర్యులు సన్మానించారు.కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నుండి బండకాడి గణేష్, హృలేఖ, వరంగల్ జిల్లా నుండి బోయిని రాజేందర్, జిల్లా అధ్యక్షులు కొత్తగూడెం నుండి షేక్ వలీ మక్సూద్, కామారెడ్డి జిల్లా నుండి షేక్ రిజ్వాన్ హైమద్, నిజామాబాదు జిల్లా నుండి రాజ్‌కుమార్, రుచిత, పెద్దపల్లి జిల్లా నుండి కె. సాయిశ్రీ, మెదక్ జిల్లా నుండి రాందిన్ కుళదీప్ అయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

# బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలి



## ఆవిష్కరించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, (జనంసాక్షి) :** ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను అప్రమత్తం, చైతన్యం చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగేందుకు రావాలని కాంగ్రెస్ నాయకులను నిలదీసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో భూపాలపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిని తదితరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును ఆవిష్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని, ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీకార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అయితే నిత్యం బీఆర్ఎస్ పార్టీపై తనలాంటి బీద బిడ్డపై విషం కక్కే మీడియా సంస్థలు సైతం హామీలకు రూపకల్పన చేసిన వారి నీతిని సమాజానికి చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. 22 నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో అక్కా చెల్లెలకు ఒక్కొక్కరికి 55 వేలు, వృద్దులు వితంతులు,బీడి కార్మికులకు 44 వేలు, దివ్యాంగులకు 44 వేలు, ఆడబిడ్డలకు తులం బంగారం, చిన్నారులు కళాశాలకు వెళ్లే స్కూటీలు, ఫీజురియింబర్స్ మెంట్ కింద వివిధ సంస్థలకు 8 వేల కోట్లు బాకీ ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే రైతు భరోసా కింద ఒక్కో రైతుకు 76 వేలు, రుణమాఫీ 80 శాతం కూడ పూర్తి చేయకుండా అనేక మంది రైతులకు రెండు లక్షల చొప్పున బాకీ ఉందన్నారు. రైతు కూలీలకు 24వేలు, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కింద 88 వేలు, విద్యాభరోసా కార్డు ఇస్తమని చెప్పిన ప్రభుత్వం ఒక్కొక్కరికి 5 లక్షలు, ఉచితబస్సుతో మోసపోయిన ఆటో అన్నలకు రెండేళ్లలో 24 వేలు బాకీ ఉన్నట్లు వివరించారు. 200 యూనీట్లు ఫ్రీ అని చెప్పినా ఎక్కడా అది అమలు కావడం లేదని, ఇల్లు లేని నిరుపేదకు ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క ఇల్లుకట్టించలేదన్నారు.ఉద్యమకారులను మభ్యపెట్టిండ్లు 250 చదరపు గజాల ఇంటి స్థలం 5 లక్షలు ఇస్తమని మోసం చేశారని, రాజీవ్ యువకిరణాల పేరు నాలుగు సార్లు దరఖాస్తులు తీసుకుని దాని ఊసే ఎత్తడం లేదన్నారు. ఇలా హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్‌ను ఉపేక్షించుకుంటూ పోతే వాళ్ల మోసాలకు హద్దులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక్కటే కాదు ప్రజాస్వామ్యం తెలిసిన వాళ్లు ఓట్లు వస్తే నోట్ల సంచులు, పథకాలను చూపి వాటిని అమలు చేయకుండా మోసం చేసే వాళ్ల గురించి సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవని, 78 ఏండ్లలో 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఇప్పటికి చీకట్లోనే ఉంచిందన్నారు. దేశం నుంచి మొదలై రాష్ట్రం గ్రామం వరకు కాంగ్రెస్ అనాదిగా మోసం చేస్తూనే వస్తుందన్నారు.ఈసారి ఎమ్మెల్యే కుటుంబం మంథని నియోజకవర్గాన్నే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని మోసం చేసిందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. 22 నెలల కాలంలో ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బాకీ పడిందని, ఆ విషయాన్ని గడపగడపకు తీసుకెళ్లాలని, మన పోరాటంతో కాంగ్రెస్ పార్టీలో చీకట్లో ఉన్న వాళ్లకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు. మనం అధికారం కోసం కాదు ప్రజల కోసమే పని చేస్తున్నామని, అధికారంలో ఉంటే ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం.. అధికారంలో లేకపోతే ప్రతిపక్షంలో ఉంటూ ప్రభుత్వం మెడలు వచ్చి పనులు చేయించాలన్నారు. ఆనాడు ఎమ్మెల్యే ఉండి కాళేశ్వరం ప్రాజెక్టు రివ్యూ మీటింగ్ పేరుతో పనులు చేయవద్దని చెప్పిన చరిత్ర మంథని ఎమ్మెల్యేదని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఒక్క క్షణం కూడా అలసత్వం చేయకుండా కాంగ్రెస్ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై నియోజకవర్గ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్ధేశం చేశారు.

# ఆడపిల్లల చదువును ప్రోత్సహిస్తే సమాజానికే వెలుగు

## క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన పాలితం రమ్య యాదవ్ సెంట్రల్ బోర్డ్ టాక్స్ అసిస్టెంట్ గా పనిచేస్తూనే స్టాఫ్ సెక్షన్ కమాండ్ గ్రాడ్యుయేట్ లెవెల్ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 882 వ ర్యాంక్ సాధించి జీఎస్టీ ఇన్స్పెక్టర్‌గా ఎంపికైన ఘనత సాధించారు. ప్రస్తుతం దసరా పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన రమ్య యాదవ్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ తరఫున ఘనంగా సన్మానించి చిరు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ, క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ.. పాలితం సత్యానారాయణ పద్మ యాదవ్ దంపతులు ఎంతో కష్టపడి తమ కూతురిని చదివించి పోటీ పరీక్షల్లో రాణించేలా ప్రోత్సహించినందుకు అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టిన రమ్య యాదవ్ గ్రామానికే గర్వకారణమని, యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అలాగే ఆడపిల్లలు చదువులో ముందుకు వస్తే కుటుంబానికే కాక సమాజానికీ గౌరవం పెరుగుతుందని, రమ్య యాదవ్ విజయంతో గ్రామంలోని ప్రతి ఆడపిల్లలో పోటీ పరీక్షల పట్ల ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు. అమ్మాయిల చదువును ప్రోత్సహించడం ద్వారా సమాజం ముందుకు వెళ్తుందని, ఒక ఆడపిల్ల చదివితే ఒక కుటుంబంతో పాటు సమాజానికి వెలుగునిస్తుంది అనే సందేశాన్ని అందరికీ రమ్య యాదవ్ విజయం గుర్తు చేస్తుందని అభిప్రాయపడ్డారు. లయన్స్ క్లబ్ సమాజంలో ఆడపిల్లల చదువును ప్రోత్సహించే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వచర్ల మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, రమ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో అంబరాన్నింటిన బతుకమ్మ సంబరాలు

## దసరా తర్వాత బతుకమ్మ ప్రత్యేకత



**ఎడపల్లి, అక్టోబర్ 4 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో శనివారం జరిగిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నింటాయి. ఈ మేరకు దసరా పండుగ తర్వాత నిర్వహించుకునే బతుకమ్మ వేడుకలకు అత్తింటి కోడళ్ళతో పాటు పుట్టింటి ఆడపడుచులు కలిసి నిర్వహించుకునే వేడుకలకు బతుకమ్మ సంబరాలు ప్రతి యేడు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ మేరకు ప్రతి ఇంట్లో గునక, తంగేడి, వివిధ రకాల పూలతో అలంకరించిన అందమైన బతుకమ్మలతో మహిళలు పెద్ద ఎత్తున పాటి చుట్టూ ఆడుతూ పండుగ విశిష్టతను చాటారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా మహిళలు ఎంతో భక్తి చేతులతో గౌరమ్మను కొలుచుతూ అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ తిరుక్కుంటూ బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద గ్రామంలోని మహిళలందరూ తాము తీసుకొచ్చిన బతుకమ్మలతో బతుకమ్మ పాటలు పాడుతూ ఉల్లాసంగా గడిపారు. అంతరం బతుకమ్మను స్థానిక ( బిక్కుంట ) బతుకమ్మ చెరువులో నిమజ్జనం చేసి ఇంటి నుండి తీసుకొని వచ్చిన అల్పాహారంను భుజించి పండుగను ముగించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ మాణిక్ , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం

## టికెట్ రానివారు నిరుత్సాహపడవద్దు

**కమ్మర్పల్లి04అక్టోబర్(జనంసాక్షి)**స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ధీమా వ్యక్తం చేశారు.శనివారం రోజున మండల కేంద్రంలోని శుక్రవారం దేవి ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల సమావేశం నిర్వహించి రాబోయే ఎన్నికల్లో ఒక్క స్థానానికి గెలిచే అవకాశం ఉన్న ముగ్గురి పేర్లను అధిష్టానానికి పంపిస్తామని.ముగ్గురిలో ఒకరి కి పార్టీ టికెట్ ఇస్తుందని టికెట్ రానివారు నిరుత్సాహపడకుండా టికెట్ వచ్చిన వారి గెలుపుకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. మండలంలోని జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచుల అన్ని స్థానాలన్నీ కాంగ్రెస్ పార్టీ కైవసం అయ్యే విధంగా పార్టీ కార్యకర్తలు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో పిసిసి అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న,జిల్లా అధికార ప్రతినిధి ఏలేటి గంగాధర్,జిల్లా కార్యదర్శి తక్కురి దేవేందర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డబోయిన నరేందర్, నాయకులు కొమ్ముల రవీందర్,బుచ్చి మల్లయ్య, నిమ్మ రాజేంద్రప్రసాద్, వేములవాడ మురళి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలి



## బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ పిలుపు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 04 (జనంసాక్షి):**త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీల సత్తా చాటాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ పిలుపునిచ్చారు. కరీంన గర్ పట్టణం లోనీ మంకమ్మతోటలో బీసీ సంక్షేమ సంఘం కార్యాల యం లో బీసీ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధోగ్గలి శ్రీధర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏన్నం ప్రకాష్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీలకతీతంగా బీసీలందరూ ఐక్యంగా ఉండి బీసీ అభ్యర్థుల గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకొని, 42 శాతం జీవో అమలు కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని, ఒక వేళ జీవో అమలు కాకపోతే, రాజకీయ పార్టీల ప్రకారంగా బీసీ రిజర్వేషన్లు అంటూ కాంగ్రెస్ మాయ మాటలు చెప్పే ప్రమాదం ఉందని దీనిని అన్ని రాజకీయ పార్టీల బీసీల నాయకులు గమనించాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల పై కాంగ్రెస్ పార్టీ ఇదే ఎజెండాతో వస్తే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్ రాకుండా చేస్తామని బీసీ సంక్షేమ సంఘం తరుపున హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల పై కాంగ్రెస్ కల్లబొల్లి మాటలకు స్వస్తిపలికి, కోర్టులో జీవో అమలు కోసం ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీలు తమ పట్టు కోసం ప్రయత్నం చేయాలని, జనరల్ స్థానాలలో కూడా బీసీల సత్తా చాటాలని కోరారు. ఈ సమావేశం లో బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వహక అధ్యక్షుడు రాచమల్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్, జిల్లా కార్యదర్శులు బండారు మల్లయ్య, నల్లవెల్లి రవి, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మదాసు సంజీవ్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత శోభయాత్ర



**సదాశివనగర్ అక్టోబర్ 4 (జనం సాక్షి)**మండల కేంద్రంలో శనివారం దుర్గామాత ను ప్రధాన వీధుల వింద ర్యాలీ నిర్వహించారు .మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ నందు దుర్గామాత 26వ వార్షికోత్సవం సందర్భంగా భజన కీర్తనలతో దుర్గామాతను ఊరేగింపుగా తీసుకెళ్లారు. మండల కేంద్రంలోని ప్రతి గ్రామంలో దుర్గామాతల వద్ద దాండియాలతోటి గాని ముత్యాలతోని దుర్గామాతను ఊరేగింపుగా తీసుకెళ్లారు .మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ దుర్గామాతను భజన కీర్తనలతో ట్రాక్టర్తీ ట్రాక్టర్సు పైన కెళ్లారు. అనంతరం సదాశివ నగర్ చెరువులో దుర్గ మాతను నిమజ్జనం చేశారు.

# రేండ్ల చిన్నారికి డెంగ్యూ పాజిటివ్ : ఎంజిఎం ఆస్పత్రిలో చికిత్స



ముత్తారం అక్టోబర్ 04(జనంసాక్షి)ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో డెంగ్యూ కలకలం సృష్టించింది.ఓడే డ్ గ్రామానికి చెందిన రత్న రమేష్ -సుమిత్ర దంపతుల కుమార్తె రియాన్షిక అనే రేండ్ల చిన్నారికి డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ అయింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్ని రోజులగా జ్వరంతో బాధపడుతుండగాఈ నేల 3న కరీంనగర్ జిల్లా కేంద్రం లోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చేర్పించి వైద్య పరీక్షలు నిర్వహించడంతో అక్కడి వైద్యులు డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ అయినట్లు చిన్నారి కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ చిన్నారి వైద్య ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎంజిఎం ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేపిస్తున్నారు. దీంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ లో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి పరీక్షలు చేయించగా డెంగ్యూగా నిర్ధారణ అయింది. ప్రస్తుతం ఆ చిన్నారి ఎంజిఎంలో చికిత్స పొందుతోంది.సకాలంలో ప్రైవేటు ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పిందని,చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.కాగా ఓడేడ్ లో డెంగ్యూ కేసు బయటపడడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డెంగ్యూ దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన ఐఎన్‌టీయూసీ చీఫ్ సంజీవరెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :**ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు.ఈ సందర్భంగా బొగ్గు గని కార్మికుల సంక్షేమం..జేబీసీసీఐ (జాయింట్ బైపార్టి కమిటి ఫర్ కోల్ ఇండస్ట్రీ) కి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చలు జరిగాయి. ఐఎన్‌టీయూసీ అనేది దేశంలోనే అతిపెద్ద..చరిత్రగల కార్మిక సంఘం,జేబీసీసీఐలో ఉన్న అన్ని కమిటీలలో ఐఎన్‌టీయూసీ ప్రతినిధులను చేర్చాలని కోరారు.దీనితో బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని పేర్కొన్నారు.దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించి, కోల్ ఇండియా ప్రతినిధులతో మాట్లాడి జేబీసీసీఐలోని అన్ని కమిటీలలో ఐఎన్‌టీయూసీకి ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)కి కొత్త బొగ్గు బ్లాకులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.సంస్థ క్రిటికల్ మినరల్స్ మైనింగ్ రంగంలో విస్తరించడానికి కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలని ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు కోరారు.దీనిపై కూడా మంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ సత్యజిత్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఆర్.డి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ బెల్ట్‌షాపులకు వర్తించదా..?

## బెల్ట్‌షాపులకు కలిసొచ్చిన గాంధీ జయంతి

**రామగుండం, జనంసాక్షి :**రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు ముందుకురాగ, ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల కోడ్ అమలులోకి తెచ్చింది.కానీ, రామగుండం పట్టణం, అంతర్గాం మండలంలోని అయా గ్రామాల్లో అక్రమ బెల్ట్‌షాపులకు ఎన్నికల కోడ్ వర్తించటం లేదనే అభిప్రాయం వ్యక్తమవు తోంది.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా యథేచ్ఛగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని, ఆబ్కారీ శాఖ పోలీసులు, సంబంధిత అధికారులు మౌనంగా ఉండటం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు.అక్రమ బెల్టుషాపులకు కలిసివచ్చిన గాంధీ జయంతి..దసరా..గాంధీ జయంతి..దసరా పండుగ ఒకటేరోజు రావటం, గాంధీ జయంతి రోజు మద్యం షాపులు మూసిఉండటం, అబ్కారీశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవటంతో రామగుండం పట్టణం, అంతర్గాం మండలంలోని సుమారు 50కి పైగా అక్రమ బెల్ట్‌షాపులలో బీర్లతో పాటు ప్రతిక్వార్టర్ నుంచి ఫుల్ బాటిల్ వరకు బ్రాండ్ ఏదైనా ప్రతిబాటిల్‌పై 30 నుండి 50 రూపాయల వరకు అధిక ధరలకు మద్యం ప్రియులను దోచుకుని..మద్యం ప్రియుల నడ్డివిరిచారనే ఆరోపణలు వస్తున్నాయి.బ్రాండి షాపులో బిల్ రిసిప్ట్‌లు ఇవ్వకుండానే అమ్మకాలు..దేశంలో కస్టమర్లు ఎక్కడ ఏ వస్తువు కొన్నా బిల్లు రిసిప్ట్‌లు ఇవ్వటం నిబంధన ఉంటుంది.కానీ మద్యం షాపులలో మాత్రం ఆ నిబంధన వర్తించదు అన్నట్టు కస్టమర్లకు బిల్లు రిసిప్ట్‌లు ఇవ్వకుండానే అంటగడతున్నారని మద్యం ప్రియులు ఆరోపించారు. గిఫ్ట్‌లు ఎవరికీ ఇస్తున్నారు..ప్రతి మద్యం కంపెనీ మద్యం కొనుగోలు చేసే కస్టమర్లను ప్రోత్సహించేందుకు గిఫ్ట్‌లు అందిస్తుంటాయి.ఈ గిఫ్ట్‌ల మీద మద్యం ప్రియులకు అవగాహన లేకపోవటంతో కస్టమర్లకు ఇవ్వాల్సిన గిఫ్ట్‌లు మద్యంషాపు నిర్వాహకులే మింగేస్తున్నారని పలువురు మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మద్యంషాపు ఎదుట మద్యం ధరలు ఏ కంపెనీ ఎ గిఫ్ట్ ఇస్తుంది అనే సమాచారంకు చెందిన బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉన్నా..కస్టమర్లకు తెలిసిపోతుందని బోర్డు ఏర్పాటు చేయటం లేదని పలువురు విమర్శిస్తున్నారు.ఈ విషయమై రామగుండం అబ్కారీ సీఐ మంగమ్మను వివరణ కోరేందుకు ఫోన్‌లో ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు.

# పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో

## పలు నేరాలపై అవగాహన




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (జనం సాక్షి)**కామారెడ్డి బస్టాండ్ ఆవరణలో శనివారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో దొంగతనాలు, సైబర్ నేరాలు,, మాదక ద్రవ్యాలు, షి టీమ్స్ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు కామారెడ్డి ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై టోల్ ఫ్రీ నెం.193 కు కామారెడ్డి షి టీమ్స్ సభ్యులు ఎంపీసీఎస్.సౌజన్య. పి సి ఎస్. భూమయ్య భాను అవగాహన కల్పించారు షి టీమ్స్ నెం.87126 86094 అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణ డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్,మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు బాల్య వివాహాలు మరియు చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాలపట్ల సేల్ ఫోన్స్ యూట్యూబ్.ఇన్స్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్,రామంచ తిరుపతి. యు.శేషారావు పి సి ఎస్. ప్రభాకర్.సాయిలు పాటల మాటల ప్రయాణికులకు అర్థమయ్యే విధంగా వివరించి కార్యక్రమం నిర్వహించారు.



# కల్లుబట్టి ముందు

## రాకాసీపేట్ గ్రామాభివృద్ధి కమిటీ నాయకుల ధర్నా

**బోధన్, అక్టోబర్ 4 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణం రాకాసీపేట్ 10వ వార్డులో నాలుగో నెంబర్ కల్లుబట్టి ముందు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు శాంతియుత ధర్నా నిర్వహించారు. గతంలో 12 రూపాయలు ఉన్న సీసా ధర ఇప్పుడు 14 రూపాయలు పెంచడంతో వార్డు సభ్యులందరూ ఉదయం నుండి సాయంత్రం వరకు శాంతియుత ధర్నా నిర్వహించారు. ఇప్పటివరకు ఒక గౌడ్ కూడా మా దగ్గరకు వచ్చి మాట్లాడిన పాపాన లేదని, ఫోన్ ద్వారా మాట్లాడడం జరిగింది కానీ ప్రత్యక్షంగా వచ్చి మాట్లాడలేదన్నారు. రోజుకు ఒక్కొక్కరు మూడు సీసాలు కల్లు తాగుతారని అందువల్ల దయచేసి గతంలో అమ్మిన ధరను కొనసాగించాలని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఏషాల రవీందర్, గుంజరి రాములు, మల్లెపూల ప్రభాకర్, లింగారెడ్డి, ఎర్రం సాయిలు, తోకల చిన్న సాయన్న, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఉత్పత్తి..ఉత్పాదకతపై సమీక్ష సమావేశం

## ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు శనివారం ఆర్జీ-1 జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ అధ్యక్షతన అన్ని డిపార్ట్‌మెంట్ అధికారులు,ప్రాజెక్టు ఆఫీసర్, ప్రాజెక్టు మేనేజర్,ప్రాజెక్టు ఇంజనీర్స్, అన్ని గనుల ఏజంట్స్, మేనేజర్స్, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఆర్జీ-1 ఏరియాకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, సంక్షేమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ అధ్యక్షతన పలువురి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని కీలకమైన పనుల పురోగతి, ప్రస్తుత స్థితి,చేపట్టబోవు పనుల వివరాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణాత్మకమైన నివేదికతో పాటు పలువురి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకున్నారు .ప్రధానంగా ఖర్చు తగ్గింపు చర్యలు,పని విధానంలో మెరుగుదల. ఉత్పత్తి,ఉత్పాదకతా పెంచడం,బొగ్గు నాణ్యతలో మెరుగుదల,భద్రతా చర్యలను బలోపేతం చేయడం,బ్యాలెన్స్ బొగ్గు నిల్వలను ఆర్థికంగా వెలికితీసేందుకు మూసివేసిన గనులను తిరిగి తెరవడానికి చొరవలు,పర్యావరణ మెరుగుదల, కాలుష్య నియంత్రణ కోసం ప్రయత్నాలు, రక్షణకు మొదటి ప్రాధాన్యత,క్రమశిక్షణ మెరుగుదల చర్యలు, ఉత్పత్తి, భద్రత, నాణ్యత, పని, వాతావరణం కోసం వినూత్న ఆలోచనలు చేయాలనీ ఈ సమీక్ష సమావేశంలో తీర్మాణించారు.ఈ కార్యక్రమంలో యస్ఓటు జిఎం చంద్రశేఖర్,ఏజంట్స్ చిలుక శ్రీనివాస్, యల్.రమేష్, ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఏరియా రక్షణ అధికారి సాయిప్రసాద్, అధికారులు శివనారాయణ, రాందాస్, వేణు,సాంబశివరావు,సియస్‌పి యస్ఇ ఫైడిశ్వర్,సర్వే అధికారి లక్ష్మిరాజు,క్రాంతి అన్ని గనుల మేనేజర్స్, వివిధ విభాగాల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఈతచెట్టుపై నుంచి పడి గీత కార్మికునికి గాయాలు



**రామగుండం, జనంసాక్షి :**అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన మేరుగు మల్లేష్ గౌడ్ అనే గీత కార్మికుడు. ఈత చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా శనివారం ప్రమాదవ శాత్తు నిచ్చన జారటంతో గిందపడిపోయాడు. తీవ్రగాయాలుకగా తోటి కులభాందవులు గమనించి.108 వాహనానికి సమాచారం ఇచ్చి గోదావరిఖని ప్రభుత్వ అస్పత్రికి తరలించారు.పరీక్షించిన వైదలు రెండు చేతులు విరిగినట్లు తెలిపారని గ్రామ గీత కార్మిక సంఘం నాయకులు తెలిపారు.బాధితుడు నిరుపేద కావటంతో ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్టీలకు రిజర్వేషన్ ఎక్కడ..?

## 15 గ్రామ పంచాయతీలలో కేవలం రెండు వార్డులకే ఎస్టి రిజర్వేషన్ల..?



**ముత్తారం అక్టోబర్ 04(జనంసాక్షి)** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్టీలకు రిజర్వేషన్ ఎక్కడ అన్న చందంగా మారింది..? సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి అభ్యర్థులుగా పోటీ చేసేందుకు రిజర్వేషన్ లేకపోయినప్పటికీ,కనీసం వార్డు సభ్యులుగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేద్దాం అనుకున్న వారికి నిరాశే ఎదురయిందని ముత్తారం మండలం ఆదివాసి సంఘం మండల ఇన్చార్జి బొమ్మిడి మల్లేష్ అన్నారు.శనివారం ఓడేడ్ గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 15 గ్రామపంచాయతీలు ఉండగా కేవలం రెండు గ్రామాల్లో రెండు వార్డులకే ఎస్టీలకు వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు రిజర్వేషన్ కల్పించడంపై ఆదివాసి గిరిజన కులస్తులు స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల పట్ల ఆగ్రహం వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా 15 గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో తొమ్మిదో వార్డు కి ఎస్టీలకు వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు రిజర్వేషన్ కల్పించగా పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పదో వార్డు కి ఎస్టిలకు వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు రిజర్వేషన్ మాత్రమే కల్పించారన్నారు.అయితే ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్,ఓడేడు, ముత్తారం గ్రామాల్లో ఎక్కువ శాతం ఎస్టీ జనాభా ఉన్నప్పటికీ కనీసం వార్డు సభ్యులుగా కూడా పోటీ చేసేందుకు రిజర్వేషన్ కల్పించకపోవడంతో గిరిజన కులస్తులు ఆందోళన చెందుతున్నామని అన్నారు,అధికారులు ఇప్పటికైనారిజర్వేషన్లు సవరించాలంటూ బొమ్మిడి మల్లేష్ తోపాటు గిరిజన కులస్తులు డిమాండ్ చేస్తున్నారు

# అలుగునూర్‌లో ముస్లింల గంధం ఉత్సవాలు



తిమ్మాపూర్ అక్టోబర్ 4 (జనంసాక్షి):తిమ్మాపూర్ మండలం అల్గునూర్ లో ముస్లిం సోదరుడు మహమ్మద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో హజ్రత్ గౌస్ ఏ-అదామ్స్ చిల్లా దర్గా వద్ద గంధం పండుగ ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని హుస్నానగర్ సాదిక్ అలీ ఇంటి నుండి గంధం, సుగంధ ద్రవ్యాలను తీసుకొని ఊరేగింపుగా దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ మేహరాజ్, మహమ్మద్ కాజా, మహమ్మద్ టిప్పు సుల్తాన్, మహమ్మద్ గౌస్ అలీ, మహమ్మద్ గౌస్ పాషా, మహమ్మద్ గౌస్ ఆజాంలు ముస్లింల ప్రతీక అయినా జెండాను ఎత్తారు. ఈ ఉత్సవాలను 25సం.లుగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు వారుతెలియజేశారు.ఈ కార్యక్రమములో చిన్నారులు యువకులు అదికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు



రాయికల్ అక్టోబర్ 04 (జనం సాక్షి ):అల్లిపూర్ గ్రామంలో శనివారం రోజున అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబంలు తెలంగాణ ఆడ బిడ్డల పండుగ బతుకమ్మ ప్రపంచంలో ఎక్కడ మహిళలకంటూ ప్రత్యేక పండుగ లేదు. తీరొక్క పువ్వును తీసుకొచ్చి అందంగా బతుకమ్మ పేర్చి ఆడపడుచులు ఆడి పాడే వేడుక ఇది. ఎంగిలి పూలతో మొదలయ్యే బతుకమ్మ సంబరం తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తోంది. శనివారం రోజున రాత్రి సద్దుల బతుకమ్మ సందర్భంగా నేలపై పూల సింగిడి విరిసింది.తీరొక్క చెట్టుకు పూసిన పూలతో అక్కాచెల్లెళ్లు పేర్చిన బతుకమ్మలతో వాకిళ్లు కొత్త శోభను సంతరించుకున్నాయి. ఆడబిడ్డల బతుకమ్మ ఆటతో గ్రామంలోని వివిధ వాడలు సందడిగా మారాయి. మహిళలు గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. 9 రోజులు కొలిచిన గౌరమ్మను రాత్రివేళ కోణమ్మ చెరువు నీటిలో నిమజ్జనం చేశారు. అనంతరం పసుపు గంధాలు పూసుకుని మహిళలు సత్తిపిండి వాయినం ఇచ్చి పుచ్చుకున్నారు. గంటలకు ఒకే, పువ్వేసి చందమామ అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడి ఆడపడుచులు వారి యొక్క భక్తిని చాటుకున్నారు. బతుకమ్మకు నివేదించిన ప్రసాదాన్ని పంచుకున్నారు. చెరువు అంత పూలవనంగా మారింది.అనంతరం పసుపు కుంకుమలు వారు తెచ్చిన సత్తిపిండిలను ఒకరికొకరు పంచుకున్నారు. వచ్చే సంవత్సరం మళ్లీ రావే బతుకమ్మ అని పాటలు పాడుతూ ఉత్సవాలు నిర్వహించారు.

# గాంధారిలో అమ్మవారికి వైభవంగా శోభయాత్ర

## ఘనంగా అమ్మవారికి అలంకరణ



గాంధారి అక్టోబర్4 (జనం సాక్షి) కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో దుర్గామాత నిమజ్జన మహోత్సవాన్ని శోభాయమానంగా నిర్వహించారు. మహిళలు ఏకరకమైన సంప్రదాయ దుస్తులు ధరించి అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇవ్వగా శ్రీ నవ దుర్గా సేన, దుర్గా నగర్ కాలనీ, శ్రీరామ నగర్ కాలనీ, ఉత్సవాల వాతావరణం నెలకొంది భజనలతో మంగళవాయిద్యాల నాదంతో ఊరంతా మారుమ్రోగింది.11 రోజుల నిత్య పూజలు, అర్చనలు, అభిషేకాలు, నిర్వహించారు, జయజయధ్వానాలతో దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేసి భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ వేడుకలో భవాని అమ్మవారి స్వాములు, యువత, మహిళలు, చిన్నారులు అందరు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని విన్యాసాలు,భాజాభజంత్రీతోఆనందోత్సవాలతో భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు.

# నేడు కాక వెంకటస్వామి 96వ జయంతి



గోదావరిఖని, జనంసాక్షి :కేంద్ర కార్మిక శాఖ మాజీ మంత్రి, పెద్దపల్లి మాజీ ఎంపీ దళిత వర్గాల స్ఫూర్తి ప్రదాత కాకా,జీ, వెంకటస్వామి, 96వ జయంతిని ఆదివారం గోదావరిఖని పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ నాయకులు తెలిపారు, గోదావరిఖని పట్టణంలోనిసింగరేణి ఆర్జీవన్ జీఎం ఆఫీస్ సమీపానగల జి ,వెంకటస్వామి విగ్రహం వద్ద జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,బొంకూరి మధు,, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ కాంపల్లి సతీష్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ లు తెలిపారు, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్,భవన నిర్మాణ కమిటీ, ఇతర దళిత సంఘాల నాయకులు హాజరై కాక జి వెంకటస్వామికి ఘన నివాళులర్పించవలసిందిగా కోరారు.

# కారు ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు

కోనరావుపేట(జనంసాక్షి): మండలంలోని వట్టిమల్ల గొల్లపెల్లి గ్రామంలో బండ రవి (46)కి చెందిన కారును ఈ నెల 2న రాత్రి సమయంలో అదే గ్రామానికి చెందిన మెదుదుల కార్తీక్ ధ్వంసం చేశారు. ఈ విషయమై రవి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేశారు. ఎవరైనా ప్రభుత్వ ఆస్తులను గాని ప్రైవేట్ ఆస్తులను గాని ధ్వంసం చేసి నష్టపరిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఉత్సాహంగా..ఉల్లాసంగా

## కాకతీయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హుజురాబాద్, అక్టోబర్ 4 (జనం సాక్షి) :హుజురాబాద్ మండలం చిన్న పాపయ్యపల్లెసమీపంలో గల సువర్ణ ఫంక్షన్ హాల్ లో 2013- 14 బ్యాచ్ కాకతీయ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ బద్దుల రాజ్ కుమార్ మాట్లాడుతూ..పూర్వ విద్యార్థుల కృషి వల్ల విద్య సంస్థ ప్రతిష్ట పెరుగుతుందని పేర్కొన్నారు. పలువురు పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇచ్చారు. గురువుల సేవలను గుర్తు చేసుకుంటూ వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వెంగళరావు రాంబాబు, ఉపాధ్యాయులు పోగుల రాజయ్య, అజ్మత్ అలీ, బండారి రమేష్, శ్రీపతి కిరణ్, తిరుపతి విద్యార్థులు మూదం మానస, పవన్, భరత్, సంతోష్ ,జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్నఇసుక ట్రాక్టర్ పట్టివేత

గంభీరావుపేట అక్టోబర్04 (జనం సాక్షి):గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆదివారం ఉదయం కో లమద్ది గ్రామానికి చెందినభూపతి మధుసూదన్, తండ్రి గంగయ్య, 34 సంవత్సరాలు ఇతడు నర్మల వాగు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా తన ట్రాక్టర్లు లో ఇసుక నింపుకొని కోలమద్ది గ్రామంలో అధిక ధరలకు అమ్ముటకు రాగా పెట్రోలింగ్ లో పట్టుకొని పోలీస్ స్టేషన్ తీసుకురాగా ఇసుక ట్రాక్టర్ అని సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు

# ఘనంగా బుగులు వెంకటేశ్వరస్వామి వార కళ్యాణం

స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 04 ( జనం సాక్షి ) :చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రోజును పురస్కరించుకొని శ్రీ స్వామివారి వారకల్యాణము వేద మంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.వివిధ గ్రామా లనుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కళ్యాణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవా లయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు రత్నాకర్ రెడ్డి, డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, గోలి రాజ శేఖర్, గణగోని రమేశ్, దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చ కుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెం ట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా, మహేష్, రాజ శేఖర్, అన్నప్రసాద దాతలు: రమేష్ - శారద,శ్రీధర్ -పద్మావతి వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.



# మహిళా పిల్లలతో అదృశ్యం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (జనం సాక్షి)కామారెడ్డి జిల్లా మాచరెడ్డి మండలం ఈసాయిపేట గ్రామానికి చెందిన పల్లికొండ అనిత, 30 నిన్న సాయంత్రం తన ఇంట్లో భర్తతో గొడవ పెట్టుకుని తన కూతురు పల్లికొండ వర్షిత, 13 మరియు తన కొడుకు పల్లికొండ శ్రీ వర్షిత్, 7 లను తీసుకుని ఇంట్లో నుండి ఎటో వెళ్లిపోయింది అని తన భర్త ఐన పల్లికొండ మహేష్ ఇచ్చిన దరఖాస్తు మేరకు మిస్సింగ్ కేస్ నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగినది.వీరి ఆచూకీ గురించి ఎవరికైనా తెలిసినట్లయితే ఈ క్రింది నెంబర్ కి కాల్ చేసి చెప్పగలరు%SI% మాచారెడ్డి: 8712686151

# గాంధారి వస్తున్న హరీష్ రావు

సదాశివ నగర్ అక్టోబర్ 4 (జనం సాక్షి)రేపే అనగా తేది:05-10-2025 ఆదివారం రోజున ఎల్లారెడ్డి నియోజకవర్గ గాంధారి మండల బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేయుచున్న శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు. మధ్యాహ్నం గాంధారి సొసైటీ నుండి హరేలే గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ తో స్వాగతం పలుకుతామని మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు తెలిపారు. సభ ప్రాంగణం హరారే గార్డెన్ గాంధారి మండల కేంద్రం. ఎల్లారెడ్డి నియోజకవర్గ అన్ని మండలాల బిఆర్ఎస్ కుటుంబ సభ్యులైన నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు భారీగా తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మహబూబాబాద్ ,అక్టోబర్ 04 (జనం సాక్షి):అనంతారం ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందుతారని అన్నారు. మహబూబాబాద్ పట్టణ శివారు అనంతారం ప్రాథమిక పాఠశాలలో 2004-05 సంవత్సరంలో 5వ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి అనిత అధ్యక్షతన పూర్వ విద్యార్థిని కాడెం సింధు సారధ్యంలో ఘనంగా జరిగింది. 2005లో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు గుగులోతు కిషన్ నాయక్ నీ ముఖ్య అతిథిగా ఆహ్వానించి వారు హెచ్ఎం గా నాడు విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రామ అభివృద్ధికి అనేక సామాజిక కార్యక్రమాలు పేద విద్యార్థులకు సహాయ సహకారాలు పాఠశాల అభివృద్ధికి అనేక సేవలు అందించిన వారికి మరియు ప్రస్తుతం ఉన్న హెచ్ఎం జి అనితకి, రత్న కుమారిని ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ గతంలో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అందరూ కలిసి గురువులను గుర్తుంచుకొని ఘనంగా సత్కరించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గని మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు



భూపాలపల్లి, అక్టోబర్ 4 (జనం సాక్షి):భూపాలపల్లి ఏరియా కేటీకే 5 ఇంక్లైన్ కు గని ఏ ఎల్ పి గని నుండి ప్రమోషన్ మీద బదిలీపై వచ్చిన మేనేజర్ మాచర్ల రమేష్ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ తరపున ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ యు కుమారస్వామి, టి శ్రీనివాస్, ఈ శ్రీకాంత్ రెడ్డి, ఏ అఖిల్ కుమార్, ఏం సదయ్య, జి స్వామి, అశోక్ పి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ లోకి వలసలు

**ముస్తాబాద్ అక్టోబర్ 4 (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండలం కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంత రాజు గారి ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఐతమ్ శ్రీనివాస్ గారికి ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాలిరెడ్డి. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జల.రాజు. ఏఎంసి చైర్మన్ తలారి రాణి నరసయ్య. గ మండల అధ్యక్షురాలు పోచమ్మల అనిత .పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం జరిగింది ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి ప్రజలకు కండ్లకు కట్టినట్టు కనబడుతుంది అభివృద్ధిని చూసి మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారు స్థానిక ఎన్నికల్లో పార్టీ ఆదేశాల మేరకు అందరం కలిసికట్టుగా పనిచేసి మండలంలో అన్ని స్థానాల్లో గెలవాలి మండల గ్రామాలను మరింత అభివృద్ధి బాటలో నడిపించాలని అన్నారు..ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ క్యారం రాజు,సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ దేవి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వంగమోహన్ రెడ్డి, ఉప సర్పంచ్, సీనియర్ నాయకులు పెంద్యాల నారాయణ, కమ్మరి శ్రీనివాస్, క్యారం రామచంద్రం, మైదంపల్లి హనుమంతరావు, పల్లపు రమేష్, ఎండి అక్రమ్, పిర్ మమ్మద్, గంత సాయికుమార్, చిగురు రాములు, సిత్తరి రవి, బంటు నవీన్, మాదాసు రౌగిత్, పాల్గొనడం జరిగింది.



# అభివృద్ధి పేరిట రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 (జనంసాక్షి)**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి అన్నారు. అయన శనివారం వేములవాడలోని వేములవాడ రూరల్ బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేసే పెద్ద కుట్ర జరుగుతుందన్నారు.ఇది హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. సుమారు వందల కోట్లతో కాశి, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాల పునర్నిర్మానంలో అభివృద్ధి పనులు చేసినప్పుడు భక్తులకు దర్శనాలు నిలిపి వేయలేదని, మరి రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు బందు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడైనా ముస్లిం మసీదులలో హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా, మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని ఆరోపించారు. పునర్నిర్మాణంలో భాగంగా దర్గాను ప్రత్యేక చోటుకు తరలించాలన్నారు. బిజెపి పార్టీ ఎప్పుడూ కూడా ఆలయాల అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా అభివృద్ధి పనులు చేసుకుంటూ పోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం,జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిరాడంబరత.. నిస్వార్థ నేత.. జువ్వాడి..!
## మాజీ మంత్రి జీవన్ రెడ్డి..

**రాయికల్ అక్టోబర్ 04(జనం సాక్షి ):**



సర్పంచిగా పనిచేసినా.. సమితి అధ్యక్షుడిగా సేవలందించినా.. రాష్ట్ర మంత్రి హెూదాలో తిరిగినా.. ఆయన తుది శ్వాస విడిచే వరకు నిరాడంబరత.. నిస్వార్థ నేతగా ప్రజల మనలను పొందిన దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.శనివారం రాయికల్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు విలువలతో కూడిన రాజకీయం చేశారని ఆయన సిద్ధాంతాలు నేటికీ అనుసరణీయమన్నారు.అనుక్షణం పేద ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించే వారని,ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ఉమ్మడి జిల్లాకు చెందిన రాజకీయ దిగ్గజాలతో ఆయన కదం పదం కలిపారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచులు తంగెళ్ల రమేష్, అత్తినేని గంగారెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,షాకీర్,బత్తిని భూమయ్య, దాసరిగంగాధర్, మున్ను,రాజారెడ్డి,చింతలపల్లి గంగారెడ్డి,తలారి రాజేష్,కోడిపెల్లి ఆంజనేయులు, బొడ్గం అంజిరెడ్డి,ఏలేటి జలంధర్ రెడ్డి, జగదీశ్వర్,నరేష్,సాయి,సంతోష్,రాజేందర్ సాగర్, రామ్ రెడ్డి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతు నాయకుడిని కలిసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 4 జనం సాక్షి
మండల రైతు నాయకుడు నాగిరెడ్డిపేట గ్రామ వాస్తవ్యులు బొల్లు నరసింహారెడ్డిని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో చర్చించారు.స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రత్యర్థులకు దీటుగా బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి,వాసు రెడ్డి గంగారెడ్డి,విక్రాంత్ రెడ్డి,షాహిద్ పాషా,లక్ష్మణ్ ఠాగూర్,ఈమామ్,సాయ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.






## భూపతిపూర్ అటవీ ప్రాంతంలో
# టేకు చెట్ల నరికివేత

**రాయికల్, అక్టోబర్ 05 (జనంసాక్షి) :**
రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ఆవరణలోని టేకు చెట్లను గతంలో గుర్తు తెలియని దుండగులు కొట్టివేయగా,ఇటీవల కాలంలో మరలా దుండగులు భూపతిపూర్ అటవీ ప్రాంతంలోని టేకు చెట్లను రాత్రి కొట్టివేయడం, ఎవరు చూడని సమయాల్లో తరలించడం జరుగుతున్నట్లు సమాచారం. స్థానికులు, అటవీ ప్రేమికులు అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఈ ఘటనలు జరుగుతున్నాయని, తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (జనంసాక్షి)**
శనివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయడానికి జిల్లా వ్యాప్తంగా 427 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని వాటిలో 194 డిఆర్డిఎ ఐకెపి ద్వారా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వానాకాలం పంట చేతికి వచ్చినందున వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి అన్ని దాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిని కవర్స్, వేయింగ్ మిషన్స్, తేమ కొలిచే మిషన్స్, గన్ని బ్యాగులు సమకూర్చామని అన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని రైతులు నుండి కొనుగోలు చేసి త్వరగా పేమెంట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్,, డిసిఎస్ఓ వెంకటేశ్వర్రావు, డిఎం సివిల్ సప్లై శ్రీకాంత్, స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాగిరెడ్డిపేట్ మండలానికి హరీష్ రావు రాక

**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 4 జనంసాక్షి**



అకాల వర్షాలతో మండలంలోని వరద ముంపుకు గురైన పంటపొలాలను పరిశీలించడానికి మాజీ మంత్రివర్యులు,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరీ హరీష్ రావు వస్తున్నట్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య తెలిపారు.కావున మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య తెలిపారు.జిల్లా సరిహద్దు అయిన పోచారం గ్రామం వద్ద ఉదయం 10 గంటలకు మాజీ మంత్రివర్యులు హరీష్ రావుకు ఘన స్వాగతం పలకడం జరుగుతుందన్నారు.